పశువుల అక్రమ రవాణా చేస్తే చర్యలు

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మే 31 : జిల్లాలో పశువులను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని శనివారం వెల్లడించారు. జూన్ 7న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడెదూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్టులు బసంత్‌నగర్, దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్టులో 24 గంటలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైతే మరో చెక్ పో స్టు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. పశువులను తరలించే వాహనం, వాహన డ్రైవర్, అమ్మినా, కొన్న వారి వివరాలు, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారనే వివరాలను అధికారులు పరిశీలిస్తారన్నారు. పశువుల మార్కెట్ (సంత)లో ప శువులను కొనడం, అమ్మ డం వెంటనే నిలిపేయాలని సూచించారు.ఎవరైనా అక్రమంగా ఆవులు, ఎద్దులను రవాణా చేస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

రైతుల హక్కులను హరించిన వ్యక్తి మోదీ

సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

సుల్తానాబాద్ రూరల్, మే 31 : రైతుల హక్కులను హరించిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కనుకుల గ్రామంలోని గోపికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ దేశంలో దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి సాధ్యపడదని, నరేంద్ర మోదీ అనుసరిస్తున్న నర హంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారెంటీలను అమలు చేయకపోతే ఇబ్బందులు, ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని హెచ్చరించారు. ఇచ్చిన హామీల అమలులో అనవసరపు అడ్డగోలు కొరీలు పెట్టి దాటు వేయడం మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. దున్నే వాడికే భూమి అనే నినాదంతో కమ్యూనిస్టు పార్టీ అవిర్భవించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. నాయకులు. తాండ్ర సదానందం, శంకర్, సునీల్, రమేశ్, రాజు, సుధాకర్, సతీశ్, సంపత్, రవి, మల్లయ్య, శ్రీనివాస్, వెంకటేశ్ ఉన్నారు.

యోగాపై అవగాహన పెంచుకోవాలి

జూలపల్లి, మే 31 : యోగా పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ యోగా దినోత్సవం దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ తీశారు. ధీర్ఘకాలిక వ్యాధు లు, కోపం నియంత్రణ, నిద్రలేమి, ఆందోళన అధిగమించడానికి నిత్యం యోగాసనాలు వేయడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. అందరూ సర్కార్ దవాఖాన ప్రాంగణంలోని 'ఆయూష్మాన్ ఆరోగ్య మందర్' సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనాని వైద్యాధికారి అబ్దుల్ రఫీ, సీహెచ్‌వో కలీంమొద్దీన్, యోగా శిక్షకురాలు సుజాత, అభ్యాసకులు నోముల గోపాల్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

కోల్‌సిటీ, మే 31: రామగుండం కార్పొరేషన్‌లో ఈ నెల 2 నుంచి చేపట్టబోయే వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా జరగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణ శ్రీ సూచించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో సమీ క్షా సమావేశం నిర్వహించారు. వంద రోజుల ప్రణాళికపై దిశా నిర్దేశం చేశారు. వానకాలంలో వరదలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వం ద రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన పారిశుధ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తప్పనిసరిగా చెత్త సేకరించడం, ప్రజా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి శుక్రవారం డ్రై డే చేపట్టం, చెత్త నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయించడం, నాలాల్లో పూడికతీత, మొక్కలు నాటడం, శిథిలావస్థలో ఉన్న కట్టడాల తొలగింపు, పైపుల ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా జరిగేలా చూడడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆదాయ వనరుల పెంపునకు నడుం బిగించాలన్నారు. కొత్త మహిళా స్వశక్తి సం ఘాలను ఏర్పాటు చేసి బ్యాంకు లింకేజీ మంజూరు, వీధి వ్యాపారులకు రుణా లు, పెండింగ్ జోన్ల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. కళాజాత ప్రదర్శన, ర్యాలీలు చేపట్టాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, డీఈలు హన్మంతరావు, షాబాజ్, జమీల్, ఆర్ఓ ఆంజనేయులు, టీపీవో నవీ న్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా డీఎంసీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆత్మహత్యాయత్నం

కాపాడిన సీఐ ఇంద్రసేనారెడ్డి

ఫర్టిలైజర్‌సిటీ, మే 31: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మహిళా కుటుంబ సమస్యలతో శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో చిన్నపాపతో సమీప గోదావరి బ్రిడ్జి వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న సీఐ ఇంద్రసేనారెడ్డి నేరుగా బాధితురాలితో ఫోన్‌లో మాట్లాడుతూ లోకేషన్‌కు తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి పోలీసుల సహాయం ఉంటుందని నమ్మకం, భరోసాకల్పించారు. వెంటనే బాధిత మహిళను పోలీస్ వాహనంలో వారి ఇంటికి తరలించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, మే 31 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు ఎంఈవో మహేశ్ తెలిపారు. ప్రతి ఏటా అందించే పాఠ్యపుస్తకాలు అన్ని పాఠశాలకు శనివారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అందజేశారు. నోట్ పుస్తకాలను ఇప్పటికే అన్ని పాఠశాలలకు అందించామన్నారు.

క్రీడాదుస్తులు అందజేత

జూలపల్లి, మే 31 : జూలపల్లిలో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి పోలీస్ కానిస్టేబుల్ మానుపాటి స్వామి ముందుకు వచ్చారు. ఈ క్రమంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఆటగాళ్లకు శనివారం స్వామి, తన తండ్రి పోలీస్ కానిస్టేబుల్ రాజయ్య జ్ఞాపకార్థం 50 టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా స్వామికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. వాలీబాల్ కోచ్ రాఖేశ్, రాజు, సుల్తాన్ సాగర్, చేపూరి మహేశ్, గీస కేతన్, మల్లెత్తుల శేఖర్ పాల్గొన్నారు.

వ్యాపార భవన సముదాయానికి భూమిపూజ

గోదావరిఖని, మే 31 : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న వ్యాపార సముదాయ భవన నిర్మాణానికి మాజీ కార్పొరేటర్ మహంకాళీ స్వామి శనివారం భూమిపూజ చేశారు. స్థానిక వ్యాపారుల సంక్షేమం దృష్ట్యా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు సమీపంలోని వ్యాపార సముదాయ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ ముస్తఫా, రామాలయం చైర్మన్ రమేశ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీశ్, నాయకులు ఉన్నారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ , మే 31 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని 7ఎల్ఈపీ గనిలో ప్రమాదవశాత్తు మరణించిన హెడ్‌వోవర్‌మెన్ సత్యనారాయణ కుటుంబానికి రూ. కోటి ప్రమాద బీమా చెక్కును ఆయన భార్య అరుణకు ఏరియా జీఎం బీ వెంకటయ్య అందజేశారు. శనివారం ఎస్‌బీఐ బ్రాంచి కార్యాలయంలో గోదావరిఖని రీజియనల్ మేనేజర్ రవీందర్‌కుమార్ సింగ్‌తో కలిసి జీఎం ఆమెకు చెక్కు అందజేశారు. ఎస్‌వోటూజీఎం రాముడు, గుర్తింపు సంఘం కార్యదర్శి రవీందర్, డీజీఎం (ప) అనిల్ కుమార్, బ్యాంకు మేనేజర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ మే 31: సింగరేణి ఆర్జీ-2 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు వనజావెంకటయ్య శనివారం సేవా సభ్యులతో కలిసి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో 2న నిర్వహించనున్న ఆవిర్భావ వేడుకలపై దిశానిర్దేశం చేశారు. సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలు ఆవిర్భావ వేడుకల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీవైపీఎం శ్యాంప్రసాద్, సభ్యులు లీలావతి, కవిత, శారద, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై గ్రామసభలు

అంతర్గాం, మే 31: భూ సమస్యలపై జూన్-3 నుంచి 20 వ తేదీ వరకు మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహిస్తామని తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. భూ సమస్యల దరఖాస్తు ఫారాలను పంచాయతీ కార్యాలయం వద్ద పొంది దరఖాస్తు చేసుకొని రసీదు పొందాలని సూచించారు. ఆయా తేదీల వారీగా నిర్వహించే గ్రామ సభలకు రైతులు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

ఆర్జీ-2 అధికారుల సంఘ అధ్యక్షుడిగా రాముడు

యైటింక్లయిన్‌కాలనీ మే 31 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఎస్‌వోటూజీఎం ఎం రాముడు ఎన్నుకున్నారు. శనివారం ఎన్‌సీవోఏ క్లబ్‌లో నిర్వహించిన అధికారుల సంఘం సమావేశంలో ఆయనను సభ్యులంతా ఏకగ్రీవంగా సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సంజీవ్, కోశాధికారిగా భాస్కర్ రెడ్డిని ఎన్నుకున్నారు. అధికారుల సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరమయ్యేలా కృషి చేయాలని సభ్యులు కోరారు

ఉద్యోగ విరమణ అధికారికి ఘన సన్మానం

గోదావరిఖని, మే 31 : సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఇంటర్నల్ అడిట్ విభాగంలో డిప్యూటీ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న గంటా మధు శనివారం ఉద్యోగ వీరమణతో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంటామధు దంపతులను జీఎం శాలువాతో సన్మానించారు. ఇంజినీర్ డీవీ రావు, డీజీఎం అడిట్ మోహన్‌రావు, సీఎంవోఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్,అధికారులు ఉన్నారు.

తడిపొడి చెత్తపై అవగాహన

పెద్దపల్లి, మే 31 : పెద్దపల్లి పట్టణం 27వ వార్డ్ శుభాష్‌నగర్‌లో తడిపొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ వార్డు ప్రజలకు పొడి, తడి సేకరణపై అవగాహన కల్పించారు. ప్రతి రోజూ ఇంట్లో వెలువడే చెత్తను ఎక్కడ పడితే పారేయకుండా తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పొడి చెత్త శుక్ర, మంగళవారం మాత్రమే సేకరిస్తారని, తడి చెత్తను ప్రతిరోజూ సేకరిస్తారని వివరించారు. వార్డ్ ఆఫీసర్లు అనూష, అశ్విత, నవ్య ప్రణీత, అనూష, కుమార్, శ్రీనివాస్, ప్రదీప్, అనిల్, సుధీర్, అరవింద్, సంజీవ్, యశ్వంత్, హరీశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డి, జవాన్ జయరాజ్, మెప్మా ఆర్పీ వునుకొండ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మరణానంతరం మెడికల్ కళాశాలకు శరీరదానం

కోల్‌సిటీ, మే 31 : గోదావరిఖనికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మంతెన రాజలింగయ్య, డిస్మిస్ కార్మికుడు నూకల గట్టయ్య తమ మరణానంతరం శరీరాలను రామగుండం మెడికల్ కళాశాలకు అప్పగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు స్థానిక గాంధీచౌక్ సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇరువురికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన పత్రాలను సీఐటీయూ అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలను వీడి మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేయాలని కోరారు. వారిని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, మెండ శ్రీనివాస్ అభినందించారు.

ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

రామగిరి, మే 31: సింగరేణి సంస్థ సీఎస్ఆర్ ద్వారా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. శనివారం స్థానిక వీటీసీలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డీటీపీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతుల ముగింపునకు ఆయన హాజరై సర్టిఫికెట్లను అందజేశారు. సమీప గ్రామాల అభివృద్ధి కోసం ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, సుమారు 38 కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వాటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బైండోవర్ నిబంధనల ఉల్లంఘన

ముత్తారం, మే 31: భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం ఆడ్వాలపల్లికి చెందిన బానోత్ రాజశేఖర్ బైండోవర్ కేసులో రూ.40 వేలు చెల్లించారు. మంథని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో రాజశేఖర్ మల్హర్ రావు మండలం ఆడ్వాలపల్లి, గాదంపల్లి తదితర గ్రామాల నుంచి మండలంలోని ఖమ్మంపల్లి, అడవీ శ్రీరాంపూర్ గ్రామాలకు నాటు సారాయి రవాణా చేస్తూ ఎక్సైజ్ పలుమార్లు పట్టుబడగా, అతడిపై కేసులు నమోదు చేశారు. అంతేగాకుండా అతడిని తహసీల్దార్ ఎదుట ఏడాది పాటు ఒక లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేశారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ నాటు సారాయి రవాణా కేసులో పట్టుబడినందుకు అతడికి రూ. 40 వేల జరిమానాను విధించారు. దీంతో శనివారం రాజశేఖర్ జరిమానా చెల్లించారు. మంథని ఎక్సైజ్ సీఐ రాకేశ్ కుమార్ మాట్లాడుతూ, నాటు సారాయి అమ్మినా, రవాణా చేసినా తయారు చేసినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు.

ఉత్తమ ఉద్యోగులుగా సత్యనారాయణ, లక్ష్మయ్య

గోదావరిఖని, మే 31 : తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ-1 యాజమాన్యం ఇద్దరు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ప్రకటించింది. జీడీకే2,2ఏ ఇంక్లైన్‌లో పనిచేస్తున్న హెడ్ ఓవర్‌మెన్ బొడ్డు సత్యనారాయణ, 1సీఎస్పీ కన్వేర్ ఆపరేటర్ కే లక్ష్మయ్యను ఎంపిక చేశారు. వీరు స్థానిక జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో జరుగు తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ చేతుల మీదుగా సన్మానం అందుకోనున్నారు.

ప్రభుత్వ దవాఖానకు నిరంతర విద్యుత్ సరఫరా

పెద్దపల్లి టౌన్, మే 31: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ దవాఖానకు నిరాంతరాయంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఎస్ఈ కంకటి మధవరావు తెలిపారు. శనివారం ఆయన ప్రభుత్వ దవాఖానను సందర్శించి, మాట్లాడారు. విద్యుత్ సరఫరాపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానలో తరుచూ అంతరాయంతో పేషంట్లకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

పెద్దపల్లి టౌన్, మే 31: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని దళిత, గిరిజన, ఆదివాసీ సంఘం నాయకుడు బొంకూరి సురేందర్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, అభయ హస్తం పథకం అమలు చేయకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ.. లేకుంటే కుస్తీ అని ఘటుగా విమర్శించారు. అభయహస్తం సాధన కోసం జూన్ 26న హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నాయకులు ముత్యపాగ నర్సింగ్‌రావు, కండెల వెంకటేశ్, బదాన రఘు, పినపాటి రజని, మల్లేశ్, మధురిమ, సురేశ్‌పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

గోదావరిఖని, మే 31 : హెచ్‌కేఆర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఫ్లోర్‌లీడర్, మాజీ కార్పొరేటర్ మహంకాళీ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు.

జాగృతి కార్యాలయ కార్యదర్శిగా బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్, మే 31: తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన పొన్న మనేని బాలాజీరావు 2002 నుంచి దాదాపు 17ఏండ్లపాటు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2001 నుంచి 2005 వరకు సర్పంచ్‌గా, 2019 నుంచి 2024 వరకు సుల్తానాబాద్ ఎంపీపీగా పనిచేశారు. తనను కార్యాలయ కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బాలాజీరావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యకలాపాలపై బాలాజీరావును (9849090215) సంప్రదించాలని సూచించారు.

కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మాజీ ఎంపీపీ బాలాజీరావు

'ఆపరేషన్ కగార్' వెంటనే నిలిపివేయాలి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సదానందం

కోల్‌సిటీ, మే 31: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణహోమాన్ని వెంటనే ఆపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సీపీఐ లెనిన్‌నగర్ శాఖ 28వ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోదావరిఖనిలో లెనిన్‌నగర్ ఏర్పాటు చేసిన డివిజన్‌లో అనేక సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో సీపీఐకి మాత్రమే ఉందన్నారు. ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో 28వ డివిజన్‌లో సీపీఐ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ పార్టీని, ప్రజా సం ఘాలను బలోపేతం చేయాలని కోరారు. పార్టీ నాయకులకు అనేక సూచన లు, సలహాలు ఇస్తున్న మధునయ్యను సన్మానించారు. మహాసభలో నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్ల య్య, శనిగరపు చంద్రశేఖర్, మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేశ్, రమేశ్‌కుమార్, ఆసాల రమ, లెనిన్, చిలుముల రాజయ్య, నవీన్, తిరుమల పాల్గొన్నారు. అనంతరం 28వ డివిజన్ కార్యదర్శిగా సిరిసిల్ల మల్లేశ్, సహా య కార్యదర్శిగా సురేందర్, కోశాధికారిగా బూడిద మల్లే శ్, 21మంది కౌన్సిల్ సభ్యులు, 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కేంద్ర నిధులు తేవడం బండికి చేతగాదు : ప్రభుత్వ విప్

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం, మే 31: కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తేవడం చేతగాని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తమ పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 108మంది బాధితులకు రూ.33.88 లక్షల సీఎంఆర్ చెక్కులు, 77లబ్ధిదారులకు రూ.77.8లక్షల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు, పార్టీపై విమర్శలు చేసే ముందు రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకు వచ్చాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా చౌకబారు విమర్శలు చేయడం మానుకొని, హుందాగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ వకీల్, ఎంపీడీవో అయినాల ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగా బుక్కయ్యారు..

సుల్తానాబాద్, మే 31: ఫేస్‌బుక్ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీయగా, వారు అడ్డంగా బుక్కయిన ఘటన శనివారం సుల్తానాబాద్‌లో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్ పట్టణంలోని ఓ కాలనీకి చెందిన వివాహిత భర్త ఇద్దరూ పిల్లలతో జీవనం సాగిస్తున్నది. భర్త హైదరాబాద్‌లో కూలి పనులు చేస్తుండగా, సజావుగా సాగుతున్న వీరి కాపురంలో ఫేస్‌బుక్ పరిచయం చిచ్చు పెటింది. భూపలపల్లి జిల్లా దమ్మన్నపేటకు చెందిన ఓ లారీ డ్రైవర్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఏకంగా ప్రియుడిని ఇంటికి పిలిపించుకున్నది. వీరి భాగోతం కాలనీ వాసులకు తెలియడంతో పలుమార్లు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో శనివారం కాలనీ వాసులు వారిని పట్టుకుని స్థానిక బోరింగ్‌కు కట్టేసి దేహశుద్ధి చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

పాలకుర్తి, మే 31 : మండలంలోని కన్నాల గ్రామంలో 125 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని లక్ష్యంగా ఎంపిక చేసిన రైతులు సన్నద్ధం కావాలని మండల వ్యవసాయశాఖ అధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కన్నాల గ్రామంలో ఎంపికచేసిన రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు అర్గానిక్ వ్యవసాయంతోనే బోలేడు లాభాలు ఉన్నాయని తెలిపారు. 125 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగుచేసే రైతులు పంటలకు సోకేసోకే చీడ పీడల నివారణకు జీవామృతాలను ఉపయోగించాలన్నారు. ఆవుపేడ, మూత్రం ఉపయోగించడంతో అధిక దిగుబడులు వస్తాన్నాయన్నారు.

దాత్రికి గోల్డ్‌మెడల్

భారత్ బీఫ్ కోచ్ ఇస్మాయిల్ బేగ్‌తో ధాత్రి

జ్యోతినగర్, మే 31: హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ వేదికగా ఈ నెల 27 నుంచి 31వరకు జరిగిన 26వ సబ్ జూనియర్ నేషనల్ రోవింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఎన్టీపీసీ మాతంగికాలనీకి చెందిన చిప్ప దాత్రి అండర్-13 విభాగంలో బంగారు పతకం సాధించింది. ఈ పోటీలకు 23రాష్ట్రాల నుంచి 360మంది పాల్గొనగా, తెలంగాణ నుంచి 24మంది క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్ డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న దాత్రి ద్రోణాచార్య అవార్డు గ్రహిత భారత్ చీఫ్ కోచ్ పర్యవేక్షణలో పోటీలో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా తల్లి దండ్రులు చిప్ప నిరంజన్ శివప్రసాద్, చిప్ప సుభాషిణి సంతోషం వ్యక్తం చేశారు.

పొగాకు వినియోగం మానవాళికి ప్రమాదం

అదనపు జిల్లాన్యాయమూర్తి శ్రీనివాస్‌రావు

ఫర్టిలైజర్‌సిటీ, మే 31 : పోగాకు వినియోగం మానవాళికి ప్రమాదకరమని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్